శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
# వార్త



## శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయిని దర్శించుకున్న వేములపాటి అజయ్‌కుమార్



**బుచ్చి జూన్ 7 ప్రభాతవార్త** పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి,కామాక్షితాయిని ఆంధ్రప్రదేశ్ పట్టణ మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ చైర్మన్ మరియు నెల్లూరు జిల్లా జనసేన పార్టీ పర్యవేక్షకులు వేములపాటి అజయ్‌కుమార్ శనివారం సాయింత్రం స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవస్ధాన కార్యనిర్వహణాధికారి ఆర్వభూమి శ్రీనివాసులురెడ్డి,మాజీ బ్రహ్మోత్సవ కమీటి సభ్యులు తిరుమూరు అశోక్‌రెడ్డి,నక్కల శివకృష్ణ, కె శ్రీనివాసులు, వారికి ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం అతిధులు ఆలయ ప్రదక్షణం చేసి స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు అతిధులు గోత్రనామాలతో శ్రీమల్లికార్జునస్వామి వారికి సహస్రనామార్చన పూజ, శ్రీకామాక్షితాయి అమ్మవారికి ఖడ్గమాల పూజ శ్రీలక్ష్మీగణపతి స్వామి వారికి,శ్రీసుబ్రహ్మణ్యేశ్వరస్వామి వారికి అష్తోత్తరశతనామార్చన పూజలు నిర్వహించారు. దేవస్ధాన కార్య నిర్వహణాధికారి అతిధులను శేషవస్త్రంతో సత్కరించి,ప్రసాదాలు అందజేశారు.ఆలయ అర్చకులు వేదఆశీర్వచన అందజేశారు. ఈకార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ సుందరామిరెడ్డి, నెల్లూరు జిల్లా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్,సీనియర్ నాయకులు నూనె మల్లికార్జున యాదవ్,శ్రీరామ్, జమీర్, కృష్ణారెడ్డి, బుచ్చి మండల అద్యక్షులు మాదవ్, నాయకులు సురేష్, సురేంద్ర, మల్లి, జయరాం,పాల్గొన్నారు.

## సోమశిల నీటిమట్టం



**అనంతసాగరం, జూన్ 7 ప్రభాతవార్త :** మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి శనివారం సాయంత్రానికి 270 క్యూసెక్కుల వంతున వరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్ధ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయంలో 40.712 టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 350, ఎన్ఎఫ్‌సికి 300, పెన్నా డెల్టాకు 3250, కండలేరు వరద కాలువకు 0 క్యూసెక్కులు వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 94.339మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

## దేవాదాయ శాఖలో ఇచ్చిన ప్రతి హామీని సంవత్సర కాలంలో నెరవేర్చాం : మంత్రి

- ఆగమశాస్త్రం ప్రకారమే అంకమ్మ తల్లి అమ్మవారికి నిత్యకైంకర్యాలు
- కందుకూరు నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి ఆనం రామనారాయణరెడ్డి





**కందుకూరు, జూన్ 7, ప్రభాతవార్త** కూటమి ప్రభుత్వం దేవాదాయ శాఖలో ఇచ్చిన ప్రతి హామీని సంవత్సర కాలంలో నెరవేర్చమని రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. శనివారం పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన, ప్రారంభోత్సవాలకు కందుకూరు విచ్చేసిన రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి స్థానిక శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఘన స్వాగతం పలికారు. తొలుత శ్రీ అంకమ్మ తల్లి దేవాలయ అధికారులు, పూజారులు ఆయనకు మేళ తాళాలు, పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అంకమ్మ తల్లి దేవాలయం వద్ద షాపింగ్ కాంప్లెక్స్, పక్కనే ఆర్‌టీసీ కాంప్లెక్స్ నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్ర దేవాదాయ పాలకవర్గాల్లో బ్రాహ్మణ, నాయి బ్రాహ్మణ వర్గాల వారిని సభ్యులుగా చేరుస్తూ చట్ట సవరణ చేశామన్నారు. అలాగే వేదం చదివిన 6వేల వేద పండితులకు మూడు సంవత్సరాల పాటు నెలకు 3000 నిరుద్యోగ సంభావనను మంజూరు చేయడం రాష్ట్రంలోని దేవాలయాల పునఃనిర్మాణానికి 500 కోట్లు ఖర్చు చేసినట్లు వివరించారు. రాష్ట్రంలోని 6ఏ కేటగిరిలోని 148 ఆలయాలకు గాను 70 ఆలయాల్లో నిత్య అన్నదాన ప్రసాదం ప్రారంభించామని. మిగిలిన వాటిలో త్వరలో ప్రారంభిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ శ్రీ అంకమ్మ తల్లి షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ భూమి పూజకు విచ్చేసిన దేవాదాయ శాఖ మంత్రి రామనారాయణ రెడ్డికి ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. శ్రీ అంకమ్మ తల్లి దేవాలయం కైంకర్యములకు సంబంధించి ఆలయ ఆగమ శాస్త్ర పండితుల సూచనలమేరకు సాంప్రదాయ బద్దంగా ఎవరి మనోభావాలు దెబ్బతినని విధంగా పూజా కార్యక్రమాలు జరుగుతాయని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. అంకమ్మ తల్లి దేవాలయ షాపింగ్ కాంప్లెక్స్ వేలం పాటలు అందరి సమక్షంలో అత్యంత పారదర్శకగా నిర్వహించామ న్నారు. ఆలయ ప్రాంగణం మొత్తం ఆధ్యాత్మిక ఉట్టిపడేలా మంత్రి, ముఖ్యమంత్రి సహాయం తీసుకుంటామని, అమ్మవారి ఆలయాన్ని ప్రముఖ పుణ్యక్షేత్రంగా చుట్టు పక్క ప్రాంతాల పర్యాటకులు సందర్శించేలా ఆధ్యాత్మిక క్షేత్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని అందుకు ప్రజలు కూడా సహకరించాలన్నారు. ఆ సందర్భంగా కాంప్లెక్స్ బాధ్యులు పిడికిటి వెంకటేశ్వర్లు మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి గజపూల మాల వేసిశాలువాతో కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, నార్నే రోశయ్య, ఉప్పుటూరు శ్రీనివాసరావు, రఫీ, శివకృష్ణ, రవిచంద్ర, మాదాల మాల్యాద్రి, బెజవాడ ప్రసాద్, జనిగర్ల నాగరాజు, రిటైర్డ్ పీఆర్ డీఈ మంచిరాజు, వెంకట మురళీమోహన్, సోమినేని రవీంద్ర, కాకుమాని ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## తుది దశకు చేరుకున్న ఆనం వెంకటరెడ్డి విగ్రహా పున: ఆవిష్కరణ ఏర్పాట్లు

### - పర్యవేక్షించిన వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, ఆనం విజయకుమార్‌రెడ్డి, ఆనం రంగ మయూర్‌రెడ్డి



**నెల్లూరు, జూన్ 7, ప్రభాతవార్త-వైద్యం** సింహపురి సేవా సమితి ఆధ్వర్యంలో పున: ఆవిష్కరించనున్న మాజీ మంత్రి స్వర్గీయ ఆనం వెంకటరెడ్డి విగ్రహా ఆవిష్కరణ ఏర్పాట్లను సీనియర్ నాయకులు వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి ఆనం విజయకుమార్‌రెడ్డి ఆనం రంగ మయూర్ రెడ్డి తదితరులు శనివారం సాయంత్రం పర్యవేక్షించారు. విగ్రహా ఆవిష్కరణకు సంబంధించి పనులు తది దశకు చేరుకున్నాయని, ప్రజా నాయకులుగా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన దివంగత నేత ఆనం వెంకటరెడ్డి, పేద బడుగు బలహీన వర్గాలకు ఎనలేని సేవలు అందించారని, ఈ సందర్భంగా వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఉదయం 10గంటలకు నగరంలోని స్థానిక రామలింగాపురం సెంటర్లో వెంకటరెడ్డి విగ్రహా పున: ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణతో పాటు పలువురు ప్రముఖులు హాజరుకానున్నారని తెలిపారు.

## స్వర్ణాంధ్ర విజన్ 2047 నెల్లూరు సిటీ కాన్స్టెన్సీ విజన్ యాక్షన్ ప్లాన్ పై సమీక్ష సమావేశం : కమిషనర్ వై. ఓ .నందన్



**నెల్లూరు కార్పొరేషన్,జూన్ 7 ప్రభాతవార్త :** స్వర్ణాంధ్ర విజన్ 2047 నెల్లూరు సిటీ కాన్స్టెన్సీ విజన్ యాక్షన్ ప్లాన్ టీం తో శనివారం సాయంత్రం నగరపాలక సంస్థ కార్యాలయంలోని కమిషనర్ ఛాంబర్ నందు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సూపరింటెండెంట్ ఇంజనీర్, సెక్రటరీ ,డిప్యూటీ డైరెక్టర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పబ్లిక్ హెల్త్, సిటీ కాన్స్టెన్సీ విజన్ యాక్షన్ ప్లాన్ కార్యదర్శులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి ని పరామర్శించిన ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి



**నెల్లూరు రూరల్, జూన్ 7, ప్రభాతవార్త** ఇటీవల చేతికి శస్త్ర చికిత్స చేయించుకున్న మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డిని నెల్లూరు కొండయ్యపాలెం గేట్ సెంటర్ లోని వారి నివాసంలో ప్రసన్న కుమార్ రెడ్డిని.. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు సిటీ ఇంచార్జ్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పరామర్శించారు.

## టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ తండ్రి మరణం బాధాకరం



**నెల్లూరు రూరల్, జూన్ 7, ప్రభాతవార్త** టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ తండ్రి మాజీ శాసనసభ్యులు పల్లా సింహాచలం మరణం బాధాకరమని నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. 1994 లో నాటి విశాఖపట్నం 2 ఎమ్మెల్యేగా నియోజకవర్గ అభివృద్ధికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని, విశాఖపట్నంలో ఆయన చేసిన అభివృద్ధి ఇప్పటికీ శాశ్వతంగా నిలిచి ఉందన్నారు. పల్లా శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ... పల్లా సింహాచలం ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థించారు.

## పోలీసులకు చిక్కిన నకిలీ ఐఆర్ఎస్ ఆఫీసర్




**నెల్లూరు క్రైమ్, జూన్ 7 ప్రభాతవార్త :** నకిలీ ఐఆర్ఎస్ అధికారి అవతారమెత్తిన ఓ ప్రబుద్ధుడిని కటకటాల్లోకి పంపించారు సంతపేట పోలీసులు. ఈ సంఘటన సంబంధించిన వివరాలను శనివారం సంతపేట పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నగర డిఎస్పి సింధు ప్రియ వెల్లడించారు. ఆమె తెలిపిన సమాచారం మేరకు కర్ణాటక రాష్ట్రం రాయచూరుకు చెందిన చెందిన రమేష్ రాంపూర్ అనే యువకుడు నకిలీ ఐఆర్ఎస్ అధికారి అవతారం ఎత్తాడు. నెల్లూరు జిల్లాకు కొత్తగా వచ్చిన డిస్ట్రిక్ట్ రీజనల్ కమిషనర్ అంటూ నెల్లూరులో హల్చల్ చేశాడు. రెండు రోజుల క్రితం తల్పగిరి రంగనాథ స్వామి ఆలయానికి వచ్చి దర్శనం చేసుకొని ఆలయ సిబ్బందిని, ఈవోని కూడా బురిడీ కొట్టించారు. తాను భూముల వివాదాలను, ఆదాయ పన్ను సమస్యలను పరిష్కరిస్తానని దేవాదాయ సిబ్బందికి చెప్పాడు. ఈ క్రమంలో ఆలయ ఈవో శ్రీనివాసులు రెడ్డికి మళ్ళీ ఫోన్ చేసి తనను కలవాలని చెప్పారు. మొదటి నుండి అధికారి వ్యవహార శైలిపై అనుమానంతో ఉన్న ఈవో పోలీసులకు ఫిర్యాదు చేశారు. సంతపేట సీఐ దశరథ రామారావు రంగంలోకి దిగి తనదైన శైలిలో విచారించడంతో ఈ నకిలీ ఐఆర్ఎస్ అధికారి భాగోతం బయటపడింది. ఈవో ఫిర్యాదుతో నకిలీ ఐఆర్ఎస్ అధికారి రమేష్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ కేసులో వేగవంతమైన చర్యలకు ఉపక్రమించిన సిఐ దశరథ రామారావును, స్టేషన్ సిబ్బందిని డీఎస్పీ అభినందించారు.

## రెండో రోజు పోలీస్ విచారణలో కాకాని : మొదటిరోజు ప్రశ్నలకు నో ఆన్సర్



**నెల్లూరు రూరల్, జూన్ 7, ప్రభాతవార్త** అక్రమ మైనింగ్ కేసులో ఏ4గా నిందితుడుగా ఉన్న మాజీ మంత్రి నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాకాని గోవర్ధన్ రెడ్డి 14 రోజుల రిమాండ్ అనంతరం పోలీస్ కస్టడీకి అప్పగించారు. నెల్లూరు జిల్లా ముత్తుకూరు మండలంలోని కృష్ణపట్నం పోర్టు పోలీస్ స్టేషన్లో విచారణ కొనసాగుతుంది. మొదటిరోజు రెండున్నర గంట పాటు జరిగిన విచారణలో డిఎస్‌పి శ్రీనివాసరావు 22 ప్రశ్నలు అడగగా వాటిలో 2 ప్రశ్నలకు మాత్రమే సమాధానం ఇచ్చినట్టు సమాచారం. వాటిలో ఒకటి పోలీసులు నోటీసులు ఇచ్చిన ఎందుకు తీసుకోలేదు అన్న ప్రశ్నకి సమాధానంగా ఆ ప్రశ్నకి కాకాని గోవర్ధన్ రెడ్డి హైదరాబాదులో కుటుంబానికి సంబంధించిన శుభకార్యం లో ఉన్నట్లు జవాబు ఇచ్చారు. రెండవ ప్రశ్న అక్రమంగా మైనింగ్ తరలించిన విషయంలో మీకు సంబంధం ఉందా అని అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానం నాకు ఏమీ తెలియదు అని మాత్రమే సమాధానం ఇచ్చినట్లు సమాచారం. రెండవ రోజు ఉదయం 10 గంటలకు ఒంటిగంటకు భోజన విరామం తిరిగి రెండవ రోజు మొదలైన పోలీసు విచారణలో ఎలాంటి సమాధానాలు చెప్పారన్న విషయం తెలియదు.



## ఉదయగిరిలో హోప్ మల్టీ స్పెషాలిటీ దంత వైద్యుల ప్రతిభ



**ఉదయగిరి, జూన్ 7, ప్రభాతవార్త :** ఉదయగిరి పంచాయతీ బస్టాండ్‌లో ఉన్న హోప్ మల్టీ స్పెషాలిటీ దంత వైద్యులు డాక్టర్ కే.సుబ్రహ్మణ్యం డాక్టర్ సీహెచ్ వినయ్ వినోద్‌బాబు ఇంప్లాంట్ సర్జరీ విజయవంతంగా నిర్వహించారు. కొండా సుబ్బారెడ్డి(65) దంత సమస్యతో తీవ్రంగా ఇబ్బందులు పడటంతో హోప్ వైద్యశాలలో సంప్రదించారు. అత్యాధునిక దంత చికిత్స నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్యశాలలో అన్ని రకాల దంత చికిత్సలు నిర్వహిస్తామని నాణ్యమైన దంత వైద్యాన్ని ప్రజలకు అందిస్తామన్నారు.

## ఇంటర్మీడియట్ ఫలితాల్లో శ్రీమేధ విజయ దుందుభి



**కావలిరూరల్, జూన్ 7 ప్రభాతవార్త :** ఇంటర్మీడియట్ బెటర్మెంట్ ఫలితాల్లో కావలి శ్రీమేధ విద్యార్థులు విజయ దుందుభి మోగించి అందరి ప్రశంశలు పొందారు. జూనియర్ ఎంపిసి విభాగంలో డి.మాలతి 470 మార్కులకు గాను 465 మార్కులు, సీఈసి విభాగంలో 500 మార్కులకు గాను 480 మార్కులు, బైపిసి విభాగంలో 440 మార్కులకు గాను 405 మార్కులతో విద్యార్థులు అగ్రస్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా శనివారం కళాశాలలో ఏర్పాటుచేసిన అభినందన కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ జానకిరాం, డైరక్టర్లు హరినారపరెడ్డి, మాల్యాద్రి, ప్రిన్సిపాల్ లోకేష్, వైస్‌ప్రిన్సిపాల్ సాయికుమార్‌లు అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థిని, విద్యార్థులను, వారి తల్లిదండ్రులను, అధ్యాపక బృందాన్ని అభినందించడం జరిగింది. అనంతరం కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకటకృష్ణారెడ్డి విద్యార్థిని మాలతిని అభినందించారు.

## ఉదయగిరిలో ఘనంగా బక్రీదు వేడుకలు



**ఉదయగిరి, జూన్ 7, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉదయగిరిలో శనివారం బక్రీద్ వేడుకలు ఘనంగా జరిగాయి. పెద్ద మసీదులో ముస్లింలు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. త్యాగానికి ప్రతీక బక్రీదు అని ప్రతి ఒక్కరు అల్లా చూపిన శాంతి, కరుణ, దయ, సేవ మార్గంలో నడుచు కోవాలని మత పెద్దలు వివరించారు. అనంతరం ముస్లింలు ఒకరినొకరు ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు చెప్పుకున్నారు.

## ఉన్నత పాఠశాలలుగా స్థాయి పెంపు: ఎంఈఓ



**ఉదయగిరి, జూన్ 7, ప్రభాతవార్త :** ఉదయగిరి మండలంలోని ప్రాథమికోన్నత పాఠశాలలు ఉన్నత పాఠశాలలుగా స్థాయి పెంచుతూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని ఉదయగిరి మండల విద్యాధికారి షేక్ మస్తాన్ వలి ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీయుపీఎస్ వెంకటరావుపల్లి, ఎంపీయుపీఎస్ దాసరిపల్లి, ఎంపీయుపీఎస్ ఉదయగిరి ఉర్దూ పాఠశాలలకు స్థాయిని పెంచారని దీనికి సంబంధించి జిల్లా ఉన్నత అధికారులు స్పష్టమైన ఆదేశాలు విడుదల చేశారని ప్రాథమికోన్నత పాఠశాలలోని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్, సభ్యులు ప్రజా ప్రతినిధులు 9,10 తరగతి విద్యార్థులకు కూడా తమ పాఠశాలలో అడ్మిషన్స్ ఇవ్వవచ్చునని తెలిపారు. ఈ విషయాన్ని తమ క్యాచ్మెంట్ పరిధిలోని అందరికి తెలియజేయాల్సిందిగా ఆయన సూచించారు.

## పేద విద్యార్థికి దక్కని ప్రతిభ అవార్డు



**వింజమూరు, జూన్ 7, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా పదో తరగతి విద్యార్థుల కోసం ప్రకటించిన షైనింగ్ స్టార్స్ ప్రతిభ అవార్డులలో బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన పూతల ధనలక్ష్మి 592 మార్కులు సాధించినప్పటికి అవార్డుకు ఎంపిక కాలేదు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలలో ఎక్కువ మార్కులు వచ్చిన ఇద్దరు ఓసీ, ఇద్దరు బీసీ, ఒక ఎస్సీ, ఒక ఎస్టీ ప్రకారం మండలానికి ఆరు మందిని ఎంపిక చేయబడతారు. ఇద్దరు విద్యార్థులు ఒకే మార్కులు తెచ్చుకుంటే వారిద్దరూ ఎంపిక కాబతారు. దీని ప్రకారం వింజమూరు మండలంలో ఆరు అవార్డులకు గాను ఏడుగురుని ఎంపిక చేశారు. ఓసీలో ముగ్గురు, బీసీలు ఇద్దరు, ఎస్సీ 1, ఎస్టీ ఒకటిగా ఉంది. 591 మార్కులతో నారాయణ స్కూల్‌కి చెందిన ఇద్దరు ఓసీ విద్యార్థులు, 595 మార్కులు మరొకరు మొత్తం ముగ్గురు ఓసీలు ఎంపికయ్యారు. అయితే 592 మార్కులు తెచ్చుకున్న పి.ధనలక్ష్మి, బీసీ బీ ఉన్నత పాఠశాలకు చెందిన పేద విద్యార్థి ఈ జాబితాలో చేరలేదు. అన్ని వసతులు ఉన్న ప్రైవేటు పాఠశాలలో కలిపి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను పోల్చడమే తప్పు ప్రభుత్వ విద్యాశాఖ 591 మార్కులకు అవార్డు ఇచ్చి 592 మార్కులు పొందిన ధనలక్ష్మికి అన్యాయం చేయడం ప్రభుత్వ పాఠశాలలను నిర్వీర్యం చేయడమేనని ఉపాధ్యాయ వర్గం తల్లిదండ్రులు తూర్పురా పడుతున్నారు. ఇకనైనా విద్యాశాఖ అధికారులు పి.ధనలక్ష్మిని షైనింగ్ స్టార్స్ అవార్డుకు ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు.

## గేదెను ఢీకొని వ్యక్తిమృతి



కావలిరూరల్, జూన్7 ప్రభాతవార్త కావలి సమీపంలోని సుచేతానగర్‌వద్ద గేదెను ఢీకొని పెద్దపవనికి చెందిన ఊటుకూరు కృష్ణారావు(55) మృతిచెందడం జరిగింది. స్థానికులు, కుటుంబసభ్యుల వివరాల మేరకు లింగసముద్రం మండలం పెద్దపవనికి చెందిన ఊటుకూరు కృష్ణారావు వారి స్వగ్రామంలో ఎల్ఐసి ఏజెంట్‌గాను, ఎలక్ట్రికల్‌షాపును నిర్వహిస్తూ ఉండేవాడని తెలియచేశారు. ఎలక్ట్రికల్ సామాన్ల కొరకు శనివారం కావలి పట్టణానికి వచ్చి ఎలక్ట్రికల్ సామాను తీసుకుని బైక్‌పై వెళుతుండగా మార్గమధ్యంలోని కావలి సమీపంలో గల సుచేతానగర్‌వద్ద గేదెను ఢీకొని బలమైన గాయాలు అవడం జరిగింది. కృష్ణారావును 108 ద్వారా కావలి ఏరియా వైద్యశాలకు తరలించగా అప్పటికే మృతిచెందాడని వైద్యులు నిర్ధారించడం జరిగింది.

## నృసింహుని నిత్యాన్నదానానికి రూ.1,01,116 విరాళం



**పెంచలకోన(రాపూరు), జూన్ 7 ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీనృసింహ స్వామి వారి నిత్యాన్న దానానికి శనివారం స్వామివారి భక్తులు రూ.1,01,116 విరాళాన్ని ఆలయ ఉప కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డి ద్వారా అందజేశారు. తోపుగుంట, అగ్రహారానికి చెందిన యం.రవీంద్ర బాబు, వారి ధర్మపత్ని శ్రీ వేణి వారి కుమారులు,కుమార్తె అభయ్ రాయ్,భువిత గార్లు కోనకు చేరుకోని ముందుగా స్వామి,అమ్మవార్ల దర్శనం చేసుకోని పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారి కార్యనిర్వహణాధికారి కార్యలయంలో స్వామి వారి నిత్యాన్నదానికి రూ.1,01,116 విరాళం ఆలయ ఉప కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డికి అందజేశారు.

## ఉపాధిహామీపై వేతనదారులకు అవగాహన




**జోరేపల్లి (రాపూరు), జూన్ 7 ప్రభాతవార్త :** రాష్ట్ర డిప్యూటీ సియం పవన్ కళ్యాణ్ సూచనల మేరకు, రాష్ట్ర సామాజిక తనిఖీ డైరెక్టర్ శ్రీకాంత్ పర్యవేక్షణలో సామాజిక తనిఖీ బృందం ఇన్ఫర్మ్ షన్ ఎడ్యుకేషన్ అండ్ కమ్యునికేషన్ బృందం శనివారం మండలంలోని జోరేపల్లి గ్రామంలో ఉపాధిహామిపై వేతనదారులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. గ్రామ స్థాయిలో మహాత్మాగాంధి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో వేతనదారుల యొక్క హక్కుల గురించి, సౌకర్యాల గురించి, పనుల ప్రాముఖ్యతను ర్యాలీ ద్వారా పిఆర్ఎ మ్యాపింగ్ ద్వారా అవగాహన కల్పించారు. మన ఊరు పనితీరులో బాగంగా గత ఆర్థిక సంవత్సరంలో జరిగిన పనులు వాటికైన ఖర్చుల వివరాలను పాఠశాల గోడపై అందరూ తెలుసుకునే విధంగా వ్రాశారు. ఐఇసి సోషల్ అడిట్ యొక్క ముఖ్య ఉద్దేశం ప్రతి కుటుంబానికి వంద రోజుల పని, రోజు వారి వేతనం రూ.307 వుండే విధంగా చేయడమని వివరించారు. తద్వారా వారి జివనోపాధి పెంపొందించడం లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ ఆధ్యక్షుడు దందోలు వెంకటేశ్వర రెడ్డి, జనసే పార్టీ నాయకురాలు కోండాపురం కస్తూరి, ఎపియ చంద్రయ్య, ఉపాధి టిఎలు,ఎప్‌ఎలు, సోషల్ అడిట్ ఎస్ఆర్‌పిలు జేఎస్ రాజు,సిఆర్ఎన్ మూర్తి, వై. లక్ష్మీనారాయణ, బి. కన్నా రెడ్డి, డిఆర్‌పిలు ఏ.శివ ప్రసాద్,జి. సుబ్రమణ్యం, కెసి సుబ్బరాయుడు, డి. మల్లిఖార్జున, యం. మల్లిఖార్జున, ఎస్ రవీంద్ర, పి. గంగప్ప తదితరులున్నారు.

## ఇంటర్ ఫలితాలలో బివిఎన్ఆర్ జెడ్‌పి హైస్కూల్ విద్యార్దుల విజయ బావుటా




**కలువాయి జూన్ 7 ప్రభాతవార్త :** ఇంటర్మీటియట్ ఫలితాలు శనివారం విడుదల కాగా బివిఎన్ఆర్ జడ్‌పి హైస్కూల్ ప్లస్ బాలికల జూనియర్ కళాశాల విద్యార్దులు మం డల ప్రథమస్దాయిలో మార్కులు సాధించి విజయబావుటా ఎగరవేశారు. పల్లాల ఉషారాణి ఎంపిసి గ్రూప్ నందు 470 మార్కులకు గాను 463 మార్కులతో మండలంలో ప్రదమస్దా నంలో నిలిచింది. అదే విధంగా దీపాగ పూజిత బైపిసి గ్రూప్ నందు 440 మార్కులు గాను 421 మార్కులతో ప్రథమస్దానంలో నిలువగా ఎంపిసి గ్రూప్ విద్యార్దినులు తాళ్లూరు కావ్య 456 ,కనసాని మౌలిక 456 మార్కులతో ద్వితీయ స్దానంలో నిలిచారు.ఈ సందర్బంగా ప్రధానోపాధ్యాయులు ఎస్‌డి అబ్బాస్ అలీ అద్యాపకులు, ఎం వి ప్రసాద్‌రావు,డి కృష్ణయ్య, ఎం రాంబాబు,లు ఉత్తమ ఫలితాలు సాదించిన విద్యార్దులను అభినందించారు. పేద బడుగు వర్గాలకు చెందిన విద్యార్దులకు హైస్కూల్ ప్లస్ వరప్రసాదిని అని ఈ కళాశాల నందు ఉచితంగా మెరుగైన విద్యతోపాటు పాఠ్య పుస్తకాలు, నోట్‌పుస్తకాలు, అందజేయడం జరుగుతుందని ఈ సందర్బంగా అద్యాపకులు తెలిపారు.

## టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ తండ్రి మరణం బాధాకరం



**కోవూరు, జూన్ 7 ప్రభాతవార్త :** మాజీ శాసనసభ్యులు పల్లా సింహాచలం మరణం బాధాకరమని కోవూరు ఎమ్మెల్యే శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి విచారం వ్యక్తం చేశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో కేర్ ఆస్పత్రిలోనే చికిత్స పొందుతున్నారని, పరిస్థితి విషమించడంతో తుది శ్వాస విడిచారన్నారు. విశాఖపట్నం2 నియోజకవర్గ అభివృద్ధికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. పల్లా సింహాచలం ఆత్మకు శాంతి చేకూరాలని. పల్లా శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## ఉదయగిరి ఆర్టీసీ డిపో ఎదుట ఐదో రోజుకు చేరిన నిరసన



**ఉదయగిరి, జూన్ 7, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉదయగిరి ఆర్టీసీ డిపోలోని కార్మికులు ఐదో రోజుకు చేరిన నిరసన కార్యక్రమం. ఈ సందర్భంగా మాట్లాడుతూ తమ దీర్ఘకాలిక డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ఉదయగిరి ఆర్టీసీ డిపో ఎదుట ఎన్ఎంయుఏ ఉద్యోగులు ఎర్ర బ్యాడ్జీలు ధరించి శనివారం తెల్లవారుజామున నిరసన వ్యక్తం చేశారు. నెల్లూరు రీజనల్ కమిటీ పిలుపు మేరకు నాలుగు రోజుల నుండి నిరసన దీక్షలు చేపడుతున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఈ విషయం దారుణం అని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే తమ డిమాండ్లను పరిష్కరించాలని వారు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంయుఏ కార్మికులు, కర్షకులు పాల్గొన్నారు.

## ఆత్మకూరులో ఘనంగా బక్రీద్ వేడుకలు



**ఆత్మకూరు, జూన్7,ప్రభాతవార్త :** ఆత్మకూరు పట్టణంలో ముస్లిం సోదరులు శనివారం ఎంతో భక్తిపారవశ్యంతో ఘనంగా బక్రీద్ వేడుకలను నిర్వహించారు.మహ్మద్ ప్రవక్త సూచించిన విధంగా ప్రతి మనిషి శాంతియుతంగా జీవితాన్ని కొనసాగించాలనే తెలిపిన బోధనలతో అల్లాని కీర్తిస్తూ ఈద్గాలోప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. మొదట పట్టణంలోని ముస్లిం సోదరులు సత్రం సెంటర్ నుండి బయలుదేరి అల్లాని కీర్తిస్తూ ఈ ద్గా ప్రాంతానికి చేరుకున్నారు. ఈద్గా ప్రాంత మసీదు పేష్ఇమామ్ క్రముజమా ఆధ్వర్యంలో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. తమ ప్రాంతంలోని ప్రతి ఒక్కరూ ఎంతో సంతోషంగా జీవించేలా అల్లా ప్రతి ఒక్కరికి దీవెనలు అందించాలని ప్రార్థించారు. అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసకుంటూ సోదరభావంతో బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం పేదలకు దాన ధర్మాలు చేశారు.

## జూలై 7న ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహణ



**ఉలవపాడు, జూన్ 7, ప్రభాతవార్త :** మహాజననేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు జూలై 7న ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అన్ని గ్రామాలలో జెండా ఆవిష్కరణ జర గడం కొరకు ప్రస్తుతం ఉన్న జెండా దిమ్మలను ఆధునికరిస్తూ లేని చోట నూతన జెండా దిమ్మలు ఏర్పాటు చేసి ఆ రోజు ఒక పండుగలా ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవాన్ని జరపాలని, ఆ గ్రామ పెద్దలకు, యువకులకు సమాచారం అందించి. కమిటీల నిర్మాణం కొరకు సమావేశాన్ని ఈనెల 11వ తేదీన కందుకూరులో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నియోజకవర్గ సమావేశం జరుగును. ఈ కార్యక్రమానికి ఉమ్మడి ప్రకాశం జిల్లా ఇన్‌ఛార్జీ సొట్ట నరేంద్రబాబు మాదిగ ముఖ్య అతిథులుగా పాల్గొననున్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ కందుకూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జీ రావినూతల ముత్తు మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు రావినూతల ఐజాక్ మాదిగ, ఎంఎస్పీ మండల అధ్యక్షులు కరేటి గోపాల్ మాదిగ, మండల కోకన్వీనర్ పున్నేపల్లి శ్రీనివాసులు మాదిగ, ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షులు కరేటి ఎలియా మాదిగ, రావినూతల వినయ్ మాదిగ, మండల నాయకులు గడ్డం నవీన్, కరేటి కోటేశ్వరరావు, కరేటి శంకర్, గద్దె ప్రసాద్, యేండ్లూరి మధు, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం అపురూపమైన సేవాకార్యక్రమం




## తిరుపతి రీజియన్ డిప్యూటి జనరల్ సెక్రటరీ మూర్తి

**కావలి, జూన్ 7 ప్రభాతవార్త :** రక్తదానం అపురూపమైన సేవాకార్యక్రమమని తిరుపతి రీజియన్ డిప్యూటి జనరల్ సెక్రటరీ జియస్‌యన్ మూర్తి తెలిపారు. దివంగత స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ యూనియన్ నాయకులు వై.తారకనాథ్ 21వ వర్ధంతిని పురస్కరించుకుని కావలి ఎస్‌బిఐ మెయిన్ బ్రాంచ్‌లో శనివారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. తారకనాథ్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సిబ్బంది సమస్యల పరిష్కారానికి ఎనలేని సేవలు అందించారన్నారు. ఆయన వర్ధంతిని పురస్కరించుకుని కావలి సిబ్బంది, వినియోగదారులు రక్తదానం చేయడం అభినందనీయమన్నారు. పలు బ్రాంచ్‌లలో ఇతర సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పటికి రక్తదానం అపురూపమైన సేవాకార్యక్రమమని ఆయన తెలిపారు. ఎక్కువ మంది రక్తదాతలు సమీకరించిన ముంగమూరు గ్రామ మాజీసర్పంచ్ ఎన్నాబత్తిన వెంకటేశ్వర్లు, కిరణ్‌కుమార్‌లను సత్కరించారు. రెడ్‌క్రాస్ రక్తకేంద్రం వైద్యాదికారిణి డాక్టర్ రమ్య ఆధ్వర్యంలో 66 మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బిఐ స్టాఫ్ యూనియన్ తిరుపతి రీజియన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి గిరిధర్, కావలి మెయిన్, టౌన్, ట్రంకురోడ్డు ఎస్‌బిఐ బ్రాంచ్‌ల కార్యదర్శులు శ్రీనివాసులురెడ్డి, జ్యోత్స్న, సుమన, పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు ప్రకాశరావు, టి.శ్రీనివాసరావు, రెడ్‌క్రాస్ ఛైర్మన్ డాకారపు రవిప్రకాష్, వైస్‌ఛైర్మన్ కె.హరినారపరెడ్డి, కోశాధికారి ఆరికట్ల మధుసూధన్‌రావు, పాలకమండలి సభ్యులు ఎస్‌కె.నయీమ్, ఎన్.ప్రణీత్, టీమ్‌సేవియర్స్ హరిచందన, తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో బక్రీదు వేడుకలు



**వింజమూరు, జూన్ 7, ప్రభాతవార్త :** ముస్లిం సోదరులు శనివారం తనకు పవిత్రమైన బక్రీదు పండుగను పురష్కరి ంచుకుని భక్తిశ్రద్దలతో బక్రీదు వేడుకలు జరుపుకున్నారు. ఉదయాన్నే శుభ్రంగా స్నానాలు చేసి నూతన వస్త్రాలు ధరించి బంగ్లా సెంటర్లోని ఈద్గా వద్దకు చేరుకు న్నారు. ముక్తి మౌలానా నిజాం ఆధ్వర్యంలో అల్లాహ్ ప్రార్ధనలు జరిపించారు. అల్లాహ్ అక్బర్ అంటూ ఏడుసార్లు ప్రార్ధన చేశారు. త్యాగానికి చిహ్నంగా ఉండాలని సూచిస్తుందని తెలిపారు. ముందుగా నమాజ్ చదివి అనంతరం బక్రీదు పద్దతులను ఆచరించారు. ఈద్ అల్ అథా అనే పండుగను బక్రీద్ అని పిలుస్తారని బక్రీదు పండుగ రోజున ప్రవక్త ఇబ్రహీం ఆజ్ఞకు విధేయత చూపుతూ తన కొడుకును బలి ఇవ్వడానికి సంసిద్దతను గుర్తు చేస్తుంది. అల్లాహ్ పట్ల తనకున్న అచంచల భక్తిని ప్రదర్శిస్తుందని అలాగే ముస్లిం సమాజానికి చెందిన ప్రజలందరూ ఉదయాన్నే అల్లాహ్‌కు ప్రార్ధనలు లేదా నమాజ్ చేయడం ద్వారా రోజు వారి పనులను ప్రారంభిస్తారు. ప్రార్ధనలు అనంతరం ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. అలాగే మిఠాయిలు పంచుకున్నారు. త్యాగానికి దానధర్మాలు చేయడం అలాగే ఇతరులకు సహాయం చేయడం తదితర పనులను చేశారు. బక్రీదు పండుగ ఇతరులకు సహాయం చేయడమే ఉద్దేశంగా నిర్ధేశింపబడిందని వారు తెలిపారు. ఈద్గా వద్దకు వింజమూరు వాసులే కాకుండా పరిసర గ్రామాల వాసులైన ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో హాజరై అల్లాహ్ ప్రార్ధనలో పాల్గొన్నారు.

## త్యాగానికి ప్రతీకగా.. బక్రీద్



**కోవూరు, జూన్ 7 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని ప్రధానఈద్గాలో శనివారం త్యాగానికి ప్రతీకగా భావించే బక్రీద్ పండుగను ముస్లింలు అత్యంత భక్తి శ్రద్దలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా అన్ని మసీదులను పూర్తిగా రంగులతో వెల్లవేయించి, విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుని మసీదుల్లో ప్రత్యేక ప్రార్ధనలు చేపట్టారు. ఈ సందర్భంగా ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు సయ్యద్ రఫీ అసోసియేషన్ కార్యదర్శి షేక్ జుబేర్ మాట్లాడుతూ త్యాగానికి ప్రతీక అయిన ఈ బక్రీద్ పర్వదినాన్ని ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకు న్నారని, ధర్మబద్దంగా మానవతాదృక్పదంతో,దైవభక్తితో సాటి మానవులను ఆదుకోవాలనే ఈ పండుగ యొక్క ప్రధాన ఉద్దే శమన్నారు ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ లేబర్ కమిషనర్ గౌస్ బాషా, వ.కోవూ రులోని ప్రధాన ఈద్గాలో ఇమామ్, ఎస్‌కే షమీమ్ పెద్దసంఖ్యలో ముస్లింలు పాల్గొన్నారు.

## వైభవంగా ధ్వజారోహణ
### -కొడిముద్దలు పంపిణీ





**కోవూరు, జూన్ 7 ప్రభాతవార్త :** కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కామాక్షి సమేత మల్లికార్జునస్వామి దేవస్థానంలో వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం ప్రాత:కాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు విశ్వనాథం సుబ్బరామయ్య స్వామి ఆధ్వర్యంలో అభిషేక పూజలను నిర్వహించారు. అనంతరం ధ్వజారోహణ కార్యక్రమాన్ని సాంప్రదాయబద్దంగా భక్తిశ్రద్దలతో నిర్వహించారు. ఈ సందర్భంగా కొడిముద్దల కోసం భక్తులు వేచి ఉన్నారు. అనంతరం వారికి కొడిముద్దలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాలకు ఉభయకర్తలుగా సూరిశెట్టి సుబ్రహ్మణ్యం-కాంతమ్మల జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణ అధికారి చేవూరి కృష్ణప్రసాద్, రుత్వికులు కృష్ణస్వామి, సుబ్బయ్య స్వామి, మురళి స్వామి, నిరంజన్ స్వామి, భక్తులు ఉన్నారు.

## ఆర్‌టీఈ ప్రవేశాల గడువు పొడిగింపు



**కోవూరు, జూన్ 7 ప్రభాతవార్త :** ప్రైవేట్ పాఠశాలలో విద్యాహక్కు చట్టం కింద కేటాయించిన సీట్లలో విద్యార్థులు చేరేందుకు సంబంధించిన గడువును జూన్ 10వ తేది వరకు ప్రభుత్వం పొడిగించడం జరిగిందని ఎంఈవో ఎస్‌కే రహీమ్ తెలిపారు. ఈ మేరకు శనివారం ఆయన మాట్లాడుతూ గతంలో ఈ నెల 7వ తేది లోగా పాఠశాలలో చేరాలని సంబంధిత విద్యాశాఖ ఆదేశాలు ఇవ్వడం జరిగిందని, 7వ తేది బక్రీద్, 8వ తేది ఆదివారం సెలవు కారణంగా కేటాయించిన సీట్లలో విద్యార్థులు చేరే గడువును 10వ తేది వరకు పొడిగించడం జరిగిందన్నారు. ఈ అవకాశాన్ని సంబంధిత విద్యార్థుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ప్రతి శనివారం అందుబాటులో లీగల్ సెల్ సేవలు




**కోవూరు, జూన్ 7 ప్రభాతవార్త :** కోవూరులోని పాటూరు రోడ్డులో వెలసి ఉన్న వైసీపీ మండల కార్యాలయంలో ప్రతి శనివారం లీగల్ సెల్‌కు సంబంధించిన న్యాయవాదులు అందుబాటులో ఉంటారని, పార్టీకి సంబంధించిన కోవూరు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలకు న్యాయపరమైన సలహాలు సూచనలు కావాలంటే వారి దగ్గర పరిష్కరించుకోవచ్చని మండల పార్టీ అధ్యక్షులు అత్తిపల్లి అనూప్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు పార్టీ కార్యాలయంలోశనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటు చేసిన కూటమి ప్రభుత్వం ఈ 11 నెలల్లో సాధించింది ఏమీ లేదన్నారు. కేవలం వైసీపీ నాయకుల మీద కేసులు పెట్టడమే పరమావధిగా పెట్టుకున్నారే తప్ప ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేసిన పాపాన పోలేదన్నారు. . రానున్న రోజుల్లో మరలా వైసీపీ ప్రభుత్వం రావడం ఖాయమని ఈ సందర్భంగా ధీమా వ్యక్తం చేశారు..లీగల్ సెల్ నేతలు మాట్లాడుతూ కేవలం కల్లబొల్లి మాటలు చెప్పి అలవికాని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందే తప్ప ఈ కూటమి ప్రభుత్వం సాధించింది ఏమీ లేదన్నారు. ప్రజలు ఈ ప్రభుత్వంలో జరుగుతున్న మోసాలను ఒక కంట గమనిస్తూనే ఉన్నారన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా వైఫల్యం చెందాయన్నారు. దళితులపై దాడులు జరుగుతున్నాయని ఇప్పటికైనా ప్రభుత్వం తమ తీరు మార్చుకోకపోతే ప్రజలే బుద్ధి చెప్పే ప్రమాదం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షుడు , పట్టణ కన్వీనర్ నరసింహులురెడ్డి, లీగల్ సెల్ న్యాయవాదులు శ్యామాచార్యులు, బాలకృష్ణ, మల్లికార్జున, , తదితరులు ఉన్నారు.

## వైభవంగా పల్లకి సేవ



**కోవూరు, జూన్ 7 ప్రభాతవార్త :** కోవూరులోని గాంధీపార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కామాక్షి సమేత మల్లికార్జున స్వామి దేవస్థానంలో బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం స్వామివారికి పల్లకి సేవ కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్దలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా సూరిశెట్టి సుబ్రహ్మణ్యం-కాంతమ్మల జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో చేవూరు కృష్ణప్రసాద్, నిర్వాహకులు మొలకల శ్రీనివాసులురెడ్డి, గాదిరాజు చక్రవర్తి, పోలుదాసు హరి, రుత్వికులు ఉన్నారు.

## మాజీ వీవోఏ సునీతను అరెస్టు చేయాలి.. సంఘ బంధం సభ్యుల డిమాండ్




**తోటపల్లిగూడూరు, జూన్ 7, ప్రభాతవార్త :** తోటపల్లిగూడూరు మండలంలోని నరకూరు పంచాయతీలో ఉన్న రెండో సంఘ బంధం సభ్యులు గతంలో తమకు వీఓఏగా పని చేసిన సునీతను అరెస్టు చేయాలని శనివారం తోటపల్లిగూడూరు పోలీసు స్టేషన్‌కు వచ్చి డిమాండ్ చేశారు. వివరాల్లోకి వెళ్తే గతంలో నరుకూరులో రెండవ సంఘ బంధంలో వీఓఏగా పని చేసింది. అప్పట్లో సంఘ బంధం సభ్యుల నుంచి భారీ మొత్తంలో డబ్బులు మోసం చేసిందని ఆరోపణల మీద సునీతను సస్పెండ్ చేయడం జరిగింది. అయితే సస్పెండె అయిన సునీతను సంబంధిత అధికారులు విచారించి అవినీతి జరిగిన సొమ్మును పొదుపు సభ్యులకు ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని అధికారులు చెప్పడం కూడా జరిగింది. ఇది ఇలా ఉంటే ఇటీవల వీఓఏ పని చేసిన సునీత తన భర్త గోపి కలిసి నరుకూరు సమీపంలో ఉన్న వారి పొలంలో పనులు చేసుకునేందుకు వెళ్లిన విషయం తెలిసిందే. అయితే అక్కడ జరిగిన ఘర్షణలో ముష్టిగుంట నాగమణి అను మహిళకు తలపై గాయమైంది. ఆమెను ఆమెతో పాటు ఉన్న కొంత మంది నెల్లూరులోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించి చికిత్స చేయించారు. విషయం తెలుసుకున్న తోటపల్లిగూడూరు పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే శనివారం నాగమణికి సంబంధించిన కొంత మంది బంధువులు రెండో సంఘ బంధం పొదుపు సభ్యులు తోటపల్లిగూడూరు పోలీసు స్టేషన్ వద్దకు చేరుకుని తమకు తగిన న్యాయం జరగలేదని సునీతపై బలమైన కేసులు బనాయించకుండా బాధితులకు న్యాయం చేయకుండా తమను కొట్టిన సునీతకు పోలీసులు న్యాయం చేస్తున్నారని వారు తెలిపారు. మాకు తగిన న్యాయం చేయకపోతే మేము ఉన్నతాధికారులను కలిసి తమ గోడు వెలబోసుకుంటామని వారు తెలిపారు.

## మర్రిపాడులో ఘనంగా బక్రీద్ పండుగ



**మర్రిపాడు, జూన్7,ప్రభాతవార్త:** మర్రిపాడు మండలం లోని అన్ని గ్రామాల్లో బక్రీద్ ను ముస్లిం సోదరులు శనివారం ఘనంగా జరుపుకు న్నారు. మండల కేంద్రమైన మర్రిపాడు ఈద్గాల వద్ద వేకువజామున ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మత గురువులు బక్రీద్ పండుగ విశిష్టతను వివరించారు. మసీదుల్లో కూడా బక్రీద్ ప్రార్థనలు నిర్వహించారు. మండలంలోని నందవరం, పల్లవోలు, అల్లంపాడు, కదిరినేనిపల్లి, పిఎన్‌పల్లి, కృష్ణాపురం, నాగినేని గుంట తదితర గ్రామాల్లో ముస్లిం సోదరులు బక్రీద్‌ను జరుపుకున్నారు. ప్రత్యేక ప్రార్థనల అనంతరం బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.అనంతరం ముస్లిం సోదరులు కుర్బాని గావించారు. మండల వ్యాప్తంగా ఈద్గా మసీదుల వద్ద పండుగ వాతావరణం నెలకొంది. త్యాగాలకు ప్రతీకగా జరుపుకునే బక్రీద్ పండుగను ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు.

## చేజర్లలలో ఘనంగా బక్రీద్ వేడుకలు



**చేజర్ల జూన్ 7 ప్రభాతవార్త :** చేజర్ల మండలంలో పలు గ్రామాలలో శనివారం బక్రీద్ పండుగ పర్వదినాన్ని ముస్లీం సోదరులు ఘనంగా జరుపుకున్నారు.ఉదయం నుండే పెద్ద సంఖ్యలో ముస్లీం సోదరులు ఈద్గా దర్గాకు హాజరై సామూహికంగా ప్రార్దన కార్యక్రమంలో పాల్గొ న్నారు. అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకొని బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేసుకు న్నారు.చేజర్లలలో ఈద్గా మైదానంలో మత గురువు బక్రీద్ పండుగ ప్రాధాన్యత గురించి వివరించారు. మొహ్మద్ ప్రవక్త చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు నడుచుకోవాలని సూచించారు. అలాగే నైతిక విలువతో కూడిన జీవితాన్ని కొనసాగించాలని అన్నారు.తమ సంపాదనలో కొంత భాగాన్ని పేదల సహాయం కోసం వినియోగించుకోవాలని సూచించారు.ఆదూరుపల్లి గ్రామంలోని ఈద్గాలో సామూహిక ప్రార్ధనలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి టిడిపి మండల అధ్యక్షులు షేక్ సిరాజ్‌ద్దీన్ ముఖ్య అతిధిగా పాల్గొని ముస్లీం సోదరులకు బక్రీద్ శుబాకాంక్షలు తెలియజేశారు.ఈకార్యక్రమంలో ముస్లీం మతగురువులు ముస్లీం సోదరులు పాల్గోన్నారు.

## ఉదయగిరిలో ప్రమాదం జరిగితే తప్ప స్పందించని విద్యుత్ శాఖ అధికారులు



**ఉదయగిరి, జూన్ 7, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉదయగిరి ట్యాంక్ బండ్ సమీపంలో ప్రమాదం జరిగితే తప్ప విద్యుత్ శాఖ అధికారులు స్పందించే పరిస్థితి లేకుండా పోయిందని పట్టణ వాసులు మండిపడుతున్నారు. శుక్రవారం రాగిపాటి నరసమ్మ ప్రమాదవశాత్తు జారి పడి ట్రాన్స్‌ఫారంకు తగలడంతో డ్రైవర్ గాయాలైతే నెల్లూరులోని ఓ ప్రైవేటు వైద్యశాలలో ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్నారు. ప్రమాదం జరిగిన తర్వాత విద్యుత్ అధికారులు రక్షణ ఏర్పాటు చేయడం విడ్డూ రంగా ఉందని ప్రజలు వాపోతున్నారు.

## దొరికితే దొంగలు - దొరక్కపోతే దొరలు

**డాక్యుమెంటు పోయినది**
నాను 13.02.2017 తేదిన దస్తావేజు నెం. 457/ 2017 గా కొనుగోలు చేసిన ఆస్తికి లింకు డాక్యుమెంటు అయిన 11.08.1977 తేదిన రిజిష్టరు కాబడిన విక్రయ పత్రం దస్తావేజు నెం.1757/1977 ను నేను 20.05.2025 తేదిన కావలి వెంగళరావు నగర్ నుండి VITS కాలేజి వద్దకు పోవుచుండగా మార్గమధ్యలో పోయినది. దొరికినవారు తెలియజేయగలరు.
ప్రతాప్ చిన్న సత్యమ్మ - సెల్: 7337265667



**ఆత్మకూరు,జూన్ 7 ,ప్రభాతవార్త:** ఆత్మకూరు నియోజకవర్గంలో కూటమి నాయకులు దోపిడి దోపిడి దొరికితే దొంగలు-దొరక్కపోతే దొరలు అన్న చందంగా మారిందని వైఎస్ఆర్‌సిపి నాయకులు పేర్కొన్నారు. ఆత్మకూరు పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి క్యాంప్ కార్యాలయంలో శనివారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగావారు మాట్లాడుతూ ఆత్మకూరు పట్టణంలోని పాత ఎంపిడిఒ కార్యాలయ భవనం కూల్చివేసి అందులో విలువైన కలపను చెర్లోయడవల్లి గ్రామానికి ఎందుకు తరలించారో ,ప్రజా ప్రతినిధులు ,అధికారులు సమాధానంచెప్పాలన్నారు. ప్రజాప్రతినిధికి దోచిపెట్టేందుకు ఈ విధంగా సహకారం అందిస్తున్నారా లేదా ఆయనకు భయపడి ప్రభుత్వాదాయానికి గండికొడుతున్నారా ప్రజలకు వివరించాలన్నారు. గతంలోను ఇదే విధంగా నారంపేట వద్ద సుమారు రెండుకోట్ల విలువైన జామాయిల్‌ను నరికి సొమ్ముచేసుకున్న విషయం మరువక ముందే మళ్ళీ లక్షల విలువచేసే కలపను తన ఇంటికి చేర్చుకోవడం వారి దోపిడి ఏ స్థాయిలో ఉందో తెలియజేస్తుందన్నారు. రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి కి ఈ విషయం ఇప్పటికే తెలిసి ఉంటుందని దీనిపై పూర్తి విచారణ జరపాలని కోరుతున్నామన్నారు. మంత్రి పేరు చెప్పుకొని అధికారులను భయపెట్టి ఇలా గ్రామాలకు తరలించిన విలువైన కలపను సోషల్ మీడియాలో వార్తలు ప్రసారం కాగానే మళ్ళీ ఎంపిడిఒ కార్యాలయానికి తీసుకువచ్చారని తీసుకెళ్ళిన దాంటో 30శాతం మాత్రమే వెనక్కి వచ్చినట్లు తెలుస్తోందని దీనిపై కూడా అధికారులు పూర్తిస్థాయిలో విచారణ జరిపి ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్న ఆ ప్రజాప్రతినిధిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య, పార్టీ పట్టణ అధ్యక్షుడు నాగులపాటి ప్రతాప్‌రెడ్డి, జడ్పీటిసి సభ్యులు పెమ్మసాని ప్రసన్నలక్ష్మి, వైఎస్ఆర్‌సిపి నియోజకవర్గ పంచాయతీరాజ్ విభాగ అధ్యక్షుడు బొమ్మిరెడ్డి రవికుమార్‌ఱెడ్డి, నోటి వినయ్‌కుమార్‌రెడ్డి, సర్పంచ్ బి.వెంకటేశ్వర్లు, సయ్యద్‌జమీర్‌బాషా , కల్పనారెడ్డి, హేమ తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో బక్రీద్ ప్రార్థనలు

– వక్ఫ్‌బోర్డ్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు



**అనుమనముద్రంపేట, జూన్7, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఏఎస్‌పేటలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీహజరత్ సయ్యద్ ఖాజా రహమతుల్లా నాయబేరసూల్‌వారి దర్గా ఆవరణలోని మదీనా మసీదులో ఈద్-ఉల్-అధా బక్రీద్ ప్రార్ధనలను ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. బక్రీద్ పర్వదినమైన శనివారం ముస్లిం సోదరులు బక్రీద్ నమాజ్ ప్రార్థనల కొరకు పిల్లలు, పెద్దలు అందరూ కొత్త బట్టలు ధరించి మసీదుబాట పట్టారు. ఈసందర్భంగా మసీద్ ఇమామ్ బక్రీద్ పవిత్రతను ఇబ్రహీం అలె సలాం, ఇస్మాయిల్ అలె సలాం వారి త్యాగాలను వివరించారు. అనంతరం ప్రత్యేక నమాజ్ ప్రార్ధనలు నిర్వహించి హజరత్‌వారి దర్గాలో సలామలు పడి దువా చేశారు. నమాజ్ అనంతరం ముస్లిం సోదరులు ఆలింగనం చేసుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.త్యాగాలకు ప్రతీక అయిన బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు గొర్రెలను కుర్బానీ చేసి పేద ప్రజలకు మాంసం పంపిణీ చేశారు. బక్రీద్ పండుగ సందర్భంగా రాష్ట్ర వక్ఫ్‌బోర్డ్ ఆదేశాల మేరకు దర్గా ఇఒ హేస్ మొహ్మద్‌హుసేన్ సూచనలతో దర్గా అకౌంటెంట్ షేక్ ఖాజా హుస్సేన్ పర్యవేక్షణలో దర్గా సిబ్బంది భక్తులకు ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాటు చేశారు. షామియానాలు, తాగునీరు, చికెన్ బిర్యానీ, పాయసం,మజ్జిగ ప్యాకెట్లు తదితర ఏర్పాట్లను చేశారు. వక్ఫ్‌బోర్డ్ చేసిన ఏర్పాట్లపై ప్రార్ధనలకు వచ్చిన భక్తులు,స్థానికులు అభినందించారు. ఎలాంటి ఇబ్బందులు జరగకుండా స్థానిక ఎస్ఐ ఎ.సైదులు ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ఈద్గా మైదానంలో ప్రత్యేక ప్రార్థనలు

బిట్రగుంట జూన్ 7ప్రభాతవార్త :మండలకేంద్రమైన బోగోలు లో శనివారం త్యాగాలకుప్రతీక అయిన బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లింసోదరులు ఈద్గా మైదానాలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. బక్రీద్ సందర్భంగా ముస్లిం సోదరులకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ముస్లింలు వారి పెద్దల సమాధులను శుభ్రంచేసి ప్రార్ధనలు నిర్వహించి పేదలకు అన్నదానం, వస్త్రదానం నిర్వహించారు.

## ఇంటర్ బెటర్మెంట్ ఫలితాల్లో సత్తాచాటిన శ్రీవశిష్ఠ





**కావలిరూరల్, జూన్ 7 ప్రభాతవార్త :** ఇంటర్మీడియట్ బెటర్మెంట్ ఫలితాల్లో కావలి శ్రీ వశిష్ఠ జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించి అందరి ప్రశంసలు పొందడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల డైరక్టర్ కె.సురేంద్రరెడ్డి శనివారం మాట్లాడారు. కళాశాల స్థాపించిన మొదటి సంవత్సరం నుండి కావలి పట్టణంలో సంచలనాలు సృష్టిస్తూ క్రమంతప్పకుండా వరుసగా నాలుగు సంవత్సరాలు అన్ని గ్రూపులలో టాన్‌ఫస్ట్ సాధించిన కావలి పట్టణంలో ఏకైక విద్యాసంస్థ శ్రీ వశిష్ఠ జూనియర్ కళాశాల అని తెలియచేశారు. జూనియర్ ఇంటర్ ఎంపిసి విభాగంలో వై.పూజిత చౌదరి 466/470, ఎస్.కృష్ణజ 466/470, ఎస్.కె.తౌహిద్ అహ్మద్ 466/470, ఎంపిసి విభాగంలో 465 మార్కులు ఒకరికి, 464 మార్కులు నలుగురికి, 463 మార్కులు ముగ్గురికి, 462 మార్కులు ఇద్దరికి, 461 మార్కు ఇద్దరికి, 460 మార్కులు ఒకరికి రావడం జరిగిందని తెలియచేశారు. జూనియర్ ఇంటర్ బైపిసి విభాగంలో బి.జ్ఞానేశ్వరి 435/440 టాన్‌ఫస్ట్ సాధించిందన్నారు. సిఇసి విభాగంలో కె.శ్రావణి 487/500 మార్కులు సాధించి టాన్‌ఫస్ట్ సాధించారన్నారు. ఎంఈసీ విభాగంలో వి.రత్నశ్రీరెడ్డి 480/500 మార్కులు సాధించి టాన్‌ఫస్ట్‌గా నిలిచారన్నారు. ఇంతటి ఘనవిజయం సాధించిన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, అధ్యాపకులకు ధన్యవాదాలు తెలియచేశారు.

## ఇంటర్ ఫలితాల్లో నారాయణ విద్యార్థుల ప్రభంజనం





**కావలిరూరల్, జూన్07 ప్రభాతవార్త :** ఇంటర్మీడియట్ ఇంప్రూవ్‌మెంట్ ఫలితాల్లో శనివారం కావలి నారాయణ విద్యార్థులు టాన్‌ఫస్ట్ సాధించి ప్రభంజనం సృష్టించి అందరి ప్రశంశలు పొందడం జరిగింది. ఇంటర్మీడియట్ ప్రథమసంవత్సరం పరీక్షాఫలితాల్లో నారాయణ కళాశాల విద్యార్థులు ఎంపిసి విభాగంలో జి.కావ్యదీపిక 466/470, జి.ముకేష్ 466/470 మార్కులు సాధించి ప్రథమస్థానంలో నిలిచారు. 460కి పైగా 25 మంది విద్యార్థులు, 450కి పైగా 52 మంది విద్యార్థిని, విద్యార్థులు ఉత్తీర్ణులైనారు. ఈ సందర్భంగా నారాయణ విద్యాసంస్థల జియం విజయభాస్కర్‌రెడ్డి, ఎసియం బాలకృష్ణారెడ్డి, డీన్ సుధాకర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ ఎస్.నాగరెడ్డిలు అత్యుత్తమ మార్కులు సాధించి విద్యార్థిని, విద్యార్థులను అభినందించడం జరిగింది.

## జలాధివాసంలో శ్రీసీతారాములు



**వింజమూరు, జూన్ 7, ప్రభాతవార్త :** వింజమూరు పంచాయతీ పరిధిలోని జీబీ కేఆర్ ఎస్టీ కాలనీ నందు జరుగుతున్న శ్రీ సీతారాముల విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు శ్రీరాముడు సీత లక్ష్మణుడు ఆంజనేయుడు విగ్రహాలను జలాధివాసంలో ఉంచారు. మొదటి రోజు అంకురార్పణగా జరిగింది. కార్యక్రమాల్లో స్వామివారికి ప్రత్యేక పూజలు, హోమాలు అభిషేకాలు జరిపించారు. రెండవ రోజు శనివారం గణపతి పూజ వేద పారాయణం క్షీరాభిషేకం వేదిక ప్రధాన హోమాలు మూలమంత్ర హోమాలు, సుదర్శన హోమాలు జరిపించారు. మధ్యాహ్నం 4గంటలకు స్వామివారి గ్రామోత్సవం జరిగింది. సాయంత్రం మహ స్వపనము చేయాలి పుష్పాది ధాన్యాది ఫలాది అధివాసములు నిత్య హోమములు జరిపించారు. అలాగే మూడవ రోజు ఆదివారం ఉదయం 7గంటల నుండి 8 గంటల లోపు యంత్రి ప్రతిష్ఠ రత్నాన్యాసము లోహాన్యాసము గర్త పూజ విగ్రహ ప్రతిష్ట శిఖర ప్రతిష్ఠ మహాకుంభాభిషేకం శాంతి కళ్యాణం, పూర్ణాహుతి తదితర కార్యక్రమాలు జరిపించి చివరిగా తీర్ధ ప్రసాద వితరణ జరుగుతుందని అర్చక బృందం తెలియజేశారు. ఈ కార్యక్రమాలను ప్రధాన అర్చకులు గంగాధర స్వామి ఆలయ అర్చకులు నవీన్ స్వామి సురేష్ తేజ శివరామకృష్ణ, సునీల్, జనార్ధన, ఫణి స్వాములు ఆధ్వర్యంలో జరిపించారు. భక్తులు అధిక సంఖ్యలో స్వామివారి కార్యక్రమాలలో పాల్గొని తీర్ధ ప్రసాదములు స్వీకరించి పునీతులయ్యారు.

## కండలేరులో 38.931 టీయంసీల నీటిమట్టం



**రాపూరు,జూన్7ప్రభాతవార్త :** మండలంలోని కండలేరు జళాశయంలో శనివారం ఉదయం నాటికి జళాశయంలో 38.931 టీయంసీల నిటి మట్టం నమెదు అయినట్లు కండలేరు ఎఇ తిరుమలయ్య తెలిపారు. జళాశయం నుండి హెడ్ రెగ్యులేటర్ ద్వారా 2460 క్యూసెక్కులు, లో లేవల్ స్యూయిస్ ద్వారా 60 క్యూసెక్కులు, హైలెవల్ కెనాల్ ద్వారా 50 క్యూసెక్కుల చొప్పున మొత్తం 2570 క్యూసెక్కులు అవుట్ ఫ్లోగా వెలుతున్నట్లు ఆయన తెలిపారు.

## దేశంలోనే రోల్ మోడల్‌గా వీఆర్ హైస్కూల్

### ఉండబోతుంది : పొంగూరు షరణి



**నెల్లూరు, జూన్ 7, ప్రభాతవార్త-వైద్యం** దేశంలోని రోల్ మోడల్‌గా వీఆర్సీ హైస్కూల్ ఉండబోతుందని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ కుమార్తె పొంగూరు షరణి తెలిపారు. ఈ సందర్భంగా వీఆర్ హైస్కూల్‌లో జరుగుతున్న ఆధునీకరణ పెయింటింగ్ పనులు, గ్రౌండ్‌లో ప్లే ఎక్విప్ మెంట్ ఏర్పాట్లు, క్లాస్ రూముల్లో డిజిటల్ ఎక్విప్‌మెంట్, ఫర్నిచర్ ఏర్పాటుపై పరిశీలించి ఎన్సిసీ సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. అనంతరం పొంగూరు షరణి మీడియాతో మాట్లాడారు. మా నాన్న నారాయణ పేద కుటుంబం నుంచి వచ్చారని, పేదల కష్టాలు మా కుటుంబానికి బాగా తెలుసన్నారు. వీఆర్సీలోనే చదివి మా నాన్న ఉన్నత స్థాయికి ఎదిగారని ఆమె కొనియాడారు. రాష్ట్రానికి గవర్నర్‌ని అందించిన ఘనమైన చరిత్ర నెల్లూరు వీఆర్సీ కి ఉందని హర్షంవ్యక్తం చేశారు. మూతపడ్డ వీఆర్ హైస్కూల్‌ని నిరుపేద పిల్లల కోసం ఆధునీకరించాలని నాన్న సంకల్పమని, అదే బాధ్యతను నాకు అప్పగించారన్నారు. ఆధునీకరణ పనులు పూర్తి కావొచ్చాయన్నారు.ఇంటర్నేషనల్ స్కూల్స్ కి ధీటుగా వీఆర్సీ రూపుదిద్దుకొంటోందని తెలిపారు. వీఆర్ హైస్కూల్‌లో ఓపెన్ జిమ్ కూడా ఏర్పాటు చేస్తున్నామని, డిజిటల్ విద్యను పేద పిల్లలకు అందుబాటులోకి తెస్తున్నామన్నారు. మంచి వాతావరణంలో విద్యాబోధన అందించడమే లక్ష్యంఅన్నారు. ఏపీని డిజిటల్ రాష్ట్రంగా చేయాలన్నది సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్, నాన్న సంకల్పం వెల్లడించారు. దేశంలోనే రోల్ మోడల్‌గా వీఆర్సీ ఉండబోతుందని ఘంటాపథంగా చెప్పారు.

## హైరిస్క్‌ప్రెగ్నెన్సీ మహిళలకు నెల్లూరు మెడికవర్‌లో సురక్షితమైన కాన్పులు



**నెల్లూరు, జూన్ 7, ప్రభాతవార్త** హైరిస్క్ ప్రెగ్నెన్సీ మహిళలకు నెల్లూరు మెడికవర్ హాస్పిటల్‌లో సురక్షితంగా కాన్పులు జరిపి అత్యాధునిక వ్యవస్థ అందుబాటులో ఉందని హాస్పిటల్ సీనియర్ గైనకాలజిస్టు డాక్టర్ వి.సీతా లక్ష్మీ, గైనకాలజిస్టు డాక్టర్ పి.మం జూష తెలియజేశారు. ఈ వ్యవస్థలో హైరిస్క్, ప్రెగ్నెన్సీ ఉన్న మహిళ ఇతర రోగా లను కంట్రోల్ చేసే నిపుణులైన వైద్యులతో సహా తల్లీ సురక్షితంగా ప్రసవించడం, బిడ్డ క్షేమంగా ఉండటం వరకు చూసుకునే గైనకాలజీ వైద్యుల వరకు అందరూ ఉంటారని పేర్కొన్నారు. హైరిస్క్ ప్రెగ్నెన్సీ మహిళలు మెడికవర్ సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. హైరిస్క్ ప్రెగ్నెన్సీ మహిళలు మెడికవర్ సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. హైరిస్క్ ప్రెగ్నెన్సీ అంటే ఏమిటి, దానికి గల కారణాలు, చికిత్సలో తీసుకోవాల్సి న జాగ్రత్తలు, చికిత్సా విధానాలను మెడికవర్ సీనియర్ గైనకాలజిస్టు డాక్టర్ వి.సీతాలక్ష్మీ, గైనకాలజిస్టు డాక్టర్ పి.మంజూషలు ప్రజల అవగాహన కోసం వివరించారు. సాధారణంగా గర్భం దాల్చిన మహిళలు ఎలాంటి సమస్య లేకుండా సాఫీగా బిడ్డను ప్రసవిస్తుంటారు. అయితే కొన్ని సందర్భాల్లో తల్లీ, గర్భంలోని బిడ్డ ఇద్దరికి ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశాలు ఉన్నాయి. ఈ క్రమంలో తల్లి, బిడ్డను ప్రసవించడం చాలా ప్రమాదకరం, కొన్ని సందర్భాల్లో తల్లి ప్రాణాలకు గానీ, మరి కొన్ని సందర్భాల్లో బిడ్డ ప్రాణానికి గానీ హానీ జరిగే అవకాశాలు ఉంటాయి. దీన్నే హై రిస్క్ ప్రెగ్నెన్సీ అని అంటారని వైద్యులు తెలియజేశారు. దీర్ఘకాలిక వ్యాధులైన అధిక రక్తపోటు గుండె జబ్బులు, కిడ్నీ వ్యాధులు, థైరాయిడ్ సమస్యలు, తదితర వ్యాధులున్న మహిళలకు ప్రెగ్నెన్సీ హైరిస్క్ అయ్యే అవకాశం ఉందని, అలాగే గతంలో నెలలు నిండకుండా ప్రసవించడం, గర్భస్రావాలు, పుట్టిన బిడ్డలో లోపాలు, సిజేరియన్ డెలివరీ చరిత్ర ఉన్న వారికి కూడా ప్రెగ్నెన్సీ హైరిస్క్ అయ్యే ప్రమాదం ఉందని వైద్యులు వెల్లడించారు. 17 ఏళ్ల కంటే తక్కువ వయస్సు ఉన్న వారు, వయసు మీద పడ్డ వారు, ఎయిడ్స్, హైపటైటిస్, లైంగిక అంటు వ్యాధులు ఉన్న వారికి కూడా ఈ సమస్య వచ్చే అవకాశం ఉందన్నారు. ధూమపానం, మద్యపానం, మాదక ద్రవ్యాల అలవాటు ఉన్న వారికి కూడా ఈ సమస్య ఎదురయ్యే అకవాశం ఉందని చెప్పారు. గర్భంలో కవలలు, అంతకంటే ఎక్కువ మంది శిశువులు ఉండటాన్ని కూడా హైరిస్క్ ప్రెగ్నెన్సీగానే చూడాలన్నారు. గర్భం మోసే సమయంలోని చివరి నెలలో మావి గర్భాశయ ముఖ ద్వారాన్ని కప్పేస్తుందని ఆ సమయంలో కూడా ప్రసవం ప్రమాదకరంగా మారుతుందని డాక్టర్ వి.సీతాలక్ష్మీ, డాక్టర్ పి.మంజూష వెల్లడించారు. ఇలాంటి హైరిస్క్ ఉన్న మహిళలకు నెల్లూరు మెడికవర్ హాస్పిటల్ ప్రత్యేకమైన వైద్య సదుపాయాలు ఉన్నాయని డాక్టర్ సీతాలక్ష్మీ, డాక్టర్ పి.మంజూష తెలియజేశారు. తల్లి, గర్భంలోని బిడ్డ ఆరోగ్య స్థితిని నిరంతరం అంచనా వేస్తూ పర్యవేక్షిస్తామని పేర్కొన్నారు. తల్లి, గర్భంలోని బిడ్డ పరిస్థితిని బట్టి ఎప్పటి కప్పుడు అధునాతనమైన అల్ట్రా సౌండ్ స్కాన్‌లు, పీటర్ హార్ట్ మానిటరింగ్ పరీక్షలను నిర్వహిస్తామన్నారు. తల్లికి ఉన్న దీర్ఘకాలిక వ్యాధులను నియంత్రించడానికి క్రమం తప్పకుండా మందులు ఇస్తూ, ఆరోగ్యకరమైన ఆహారం, సరైన బరువు నిర్వహణ, విశ్రాంతి ద్వారా తల్లికి ఒత్తిడి లేకుండా ఉపశమనం కల్పిస్తామని వెల్లడించారు. ప్రసవం సమయంలో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కోవడానికి ముందుగానే ప్రణాళికలను రూపొందిస్తామని, అవసరమైన సిజేరియన్ ద్వారా డెలివరీ చేస్తామని తెలిపారు. నెలలు నిండకుండా బిడ్డ ప్రసవం అయ్యే సందర్భం, లేదా ఇతర సమస్యలతో బిడ్డ ప్రసవిస్తే, బిడ్డకు ప్రత్యేక సంరక్షణ అందించడానికి మెడికవర్ హాస్పిటల్‌లో నియోనాటల్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్ అందుబాటులో ఉందని వెల్లడించారు. అవసరమైతే కార్డియాలజిస్టులు, న్యూరాలజిస్టులు వంటి ఇతర నిపుణులతో కలిసి పని చేసే సదుపాయం మెడికవర్‌లో ఉందన్నారు. హైరిస్క్ ప్రెగ్నెన్సీ అనేది ఆందోళన కలిగించే విషయమే అయినప్పటికి మెడికవర్ హాస్పిటల్‌లో నిపుణులైన వైద్య బృందం సరైన సంరక్షణ, వైద్య సేవలతో తల్లులు ఆరోగ్యకరమైన బిడ్డలను సురక్షితంగా ప్రసవిస్తారని, హైరిస్క్ ప్రెగ్నెన్సీ అని నిర్ధారణ అయితే మెడికవర్ హాస్పిటల్‌ను సంప్రదించి సురక్షితంగా పండంటి బిడ్డను ప్రసవించాలని డాక్టర్ వి.సీతాలక్ష్మీ, డాక్టర్ పి.మంజూష సూచించారు.

## చంద్రన్న పల్లెపండుగ - 18 గ్రామాలలో అభివృద్ధి పనులు ప్రారంభం



**నెల్లూరు రూరల్, జూన్ 7, ప్రభాతవార్త** నెల్లూరు రూరల్ దొంతాలి, ఉప్పుటూరు, సౌత్ మోపూరు ఆమంచర్ల గ్రామాలలో అభివృద్ధి పనులకు స్థానిక ప్రజలతో కలిసి నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ప్రారంభించారు. గతంలో ఎన్నడు లేనివిధంగా రూరల్ అభివృద్ధి లక్ష్యంగా కోటంరెడ్డి బ్రదర్స్ పనిచేయడం సంతోషంగా ఉందని స్థానిక ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వ విధానాలతో ప్రజలు నానా అవస్థలు పడ్డారు. ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులు పూర్తిచేసి, ప్రజలకు అంకితం చేస్తామని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తెలిపారు. తెలుగుదేశం పార్టీ కూటమి అధికారంలోకి వచ్చాక నెల్లూరు రూరల్‌లో అభివృద్ధి పనుల జాతర కొనసాగుతుంది అన్నారు. అన్నిరకాలుగా ఆంధ్రప్రదేశ్‌ను ముందుకునడిపిస్తూ, మనకోసం కష్టంచేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ప్రజలందరి ఆశీస్సులు ఉండాలి ఆయన తెలిపారు. అభివృద్ధి పనుల్లో ఎలాంటి రాజీ పడకుండా రాష్ట్రంలోనే నెల్లూరు రూరల్‌కు ఒక ప్రత్యేక గుర్తింపు చేస్తామని తెలిపారు.

## రేషన్ కార్డు ఈకేవైసీ పట్ల అలసత్వం వద్దు జూన్ 30 లోగా పూర్తి చేసుకోవాలి: తహసీల్దార్



**కోవూరు, జూన్ 7 ప్రభాతవార్త** : కోవూరు మండలంలోని అన్ని చౌక డిపోల పరిధిలో ఇంకా ఈకేవైసీ చేసుకోని కార్డుదారులు ఈ నెల 30వ తేది లోగా తప్పనిసరిగా సంబంధిత రేషన్ డీలర్ల వద్ద ఉన్న ఈ-పాస్ మిషన్‌లో నమోదు చేసుకోవాలని తహసీల్దార్ నిర్మలానందబాబా తెలిపారు. ఈ మేరకు శనివారం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ రేషన్ పంపిణీ వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. కోవూరు మండలానికి సంబంధించి మొత్తం 47 రేషన్ షాపులకు గానూ 223845 కార్డులు ఉన్నాయన్నారు. ఇప్పటివరకు 161315 రేషన్ కార్డులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. అదేవి ధంగా ఉన్న రేషన్ కార్డుల్లో 2440 కార్డులు వృద్ధులకు, దివ్యాం గులకు సంబంధించిన కార్డులు ఉండగా.. శనివారం నాటికి 1782 మందికి రేషన్ సరుకులు ఇవ్వడం జరిగిందన్నారు. మిగిలిన 868 మందికి యుద్ధప్రాతిపదికన అందజే యాలన్నారు. అదేవిధంగా ఈకేవైసీకి సంబంధించి కోవూరు మండలంలో 61674 యూనిట్లు ఉండగా.. ఇప్పటివరకు 57494 యూనిట్లకు ఈకేవైసీ నమోదు చేయడం జరిగిందన్నారు. పెండింగ్ ఉన్న యూని ట్లలో ఐదు సంవత్సరాల లోపు 510 మంది 80 సంవత్సరాల పైబడిన వృద్ధులు 54 మంది ఉన్నారన్నారు. అదేవిధంగా ఈకేవైసీ నేటికీ చేయించుకోని వారు 3616 మంది ఉండగా.. వారంతా ఈ నెల 30వ తేదిలోగా తప్పనిసరిగా ఈకేవైసీ నమోదు చేసుకోవాలన్నారు. శనివారం బక్రీద్ పర్వదినం సందర్భంగా అన్ని ఈద్గాల్లో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తగు ఏర్పాట్లు కూడా చేపట్టడం జరిగిందని, ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేస్తున్నామన్నారు.

# వైభవంగా ఆత్మరాముని శేషవాహన సేవ







**సంగం జూన్ 7 ప్రభాతవార్త** సంగం మండలం అన్నారెడ్డిపాళెం గ్రామంలో వెలసివున్న శ్రీ సీతా లక్ష్మణ సమేత ఆత్మరామస్వామి వారి సన్నిధిలో జరుగుతున్న బ్రహ్మోత్స వాలలో భాగంగా సీతా లక్ష్మణ సమేతుడైన ఆత్మరామ స్వామి వారు శేషవాహనంపైన భక్తులకు దర్శనమిచ్చారు. స్వామి వారిని సుగంధ పరమళ పుష్పాలతో అలంకరించారు. అర్చకులు వేదగిరి సత్యనారాయణ చార్యు లు,వేదగిరి భంత్‌స్వామి పూజా కార్యక్ర మా లు నిర్వహించారు. భక్తులు పెద్దఎత్తున తరలి వచ్చి స్వామి అమ్మవారిని దర్శించుకు న్నారు. ఈ కార్యక్రమానికి ఉభయ కర్తలుగా దొడ్ల పద్మనాభరెడ్డి, బుజ్జిరెడ్డి, దొడ్ల కోదండ రామిరెడ్డి వ్యవహరించగా అర్చకులు వారిని వేదమంత్రలాతో ఆశీర్వదించారు. ప్రత్యేక కార్యక్రమ నిర్వహకులుగా మద్దిశెట్టి వెంకట రమణయ్య, సూరా వెంకటేశ్వర్లు, జగన్నాధం ఏడుకొండలు, భీమతాటి రాము, కీర్తిశే షులు పాటూరు బుజ్జయ్య, వేదగిరిభరత్‌కుమార్, పగడాల శ్రీహరి వ్యవహరించారు. తెలంగాణ బోనాల వారిచే నిర్వహించిన సాంస్కృతిక నృత్య కార్యక్ర మాలు విశేషంగా అకర్షించబడ్డాయి.

## మీరారెడ్డిని పరామర్శించిన మాజీ మంత్రి ప్రసన్న



**కోవూరు జూన్ 7 ప్రభాతవార్త కోవూరు** మండలం ఇనమడుగు గ్రామానికి చెందిన వైసిపి పార్టీ సీనియర్ నాయకులు మీరారెడ్డి ఆరోగ్యం సరిగా లేకపోవడంతో శనివారం మాజీ మంత్రి వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ప్రసన్నకుమార్‌రెడ్డి వారి గృహానికి వెళ్ళి ఆయను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మీరారెడ్డి ఆరోగ్య పరిస్థితిపై వాకబు చేసి ధైర్యంగా ఉండాలని ఈ సందర్భంగా ఆయన పేర్కున్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మండల పార్టీ అద్యక్షులు ఆనుప్‌రెడ్డి, వైస్ ఎంపిపి నరసింహులురెడ్డి, వైసిపి జిల్లా ఉపాధ్యాక్షులు రాధాకృష్ణారెడ్డి, పార్టీ సీనియర్‌నాయకులు వసంత్‌కుమార్‌రెడ్డి, మల్లికార్జునరెడ్డి, హరిప్రసాద్‌రెడ్డి, సుధీర్‌రెడ్డి, జెడ్‌పిటిసి సభ్యురాలు శ్రీలత గ్రామ సర్పంచ్ ప్రమీలమ్మ తదితరులున్నారు.

## పల్లా సింహాచలం మరణం విచారకరం ఎమ్మెల్యే



**కావలి, జూన్7 ప్రభాతవార్త** టిడిపి రాష్ట్ర అద్యక్షులు పల్లా శ్రీనివాస్ తండ్రి, మాజీ శాసనసభ్యులు పల్లా సింహాచలం మరణం విచార కరమని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి తెలిపారు. శనివారం ఆయన మాట్లాడారు. 1994లో విశాఖపట్నం-2 ఎమ్మెల్యేగా నియోజకవర్గ అభివృద్ధికి సింహాచలం చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ పల్లా కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

## కావలిలో ఘనంగా జరిగిన బక్రీద్ వేడుకలు



**కావలి, జూన్7 ప్రభాతవార్త** కావలి పట్టణంలో శనివారం బక్రీద్ ప్రార్ధనలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ ప్రార్ధనల్లో పట్టణంలోని ముస్లిం సోదరులు అత్యంత భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. పట్టణంలోని అహ్లే హదీస్ జమాత్‌వారు మహేంద్ర లేఅవుట్‌లో ప్రార్ధనలు చేశారు. వైకుంఠపురంలో మదీన మసీదు, కసాయివీధిలో అక్సా మసీదు, కచ్చేరిమిట్టలో నూర్ మసీదు నిర్వాహకులు ప్రార్ధనలు చేశారు. రైల్వేరోడ్డులోని ఎంతో ప్రతిష్ఠ కలిగిన జామియా మసీదు, తుఫాన్‌నగర్‌లోని ఈద్గా మైదానం, గోరింకపాలెంలో ఉమర్ మసీదు, జెండావీధిలో సున్నత్ జమాత్ మసీదులలో ప్రార్ధనలు నిర్వహించారు. ఈ వేడుకల్లో హిందూ, ముస్లిం సోదరులు శుభాకాంక్షలు తెలిపుకున్నారు. కావలి పట్టణంలోని మసీదులవద్ద మున్సిపల్ కమీషనర్ శ్రావణ్‌కుమార్ ఆధ్వర్యంలో మంచినీరు, శానిటైషన్, తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా పోలీసు చర్యలు చేపట్టారు.

## ఎమ్మెల్యే ఆదేశాలతో కాలువల మరమ్మతులు



**కోవూరు, జూన్ 7 ప్రభాతవార్త :** కోవూరు మండలం గుమ్మలదిబ్బ గ్రామంలో గత ప్రభుత్వం నిర్లక్ష్యం వలన డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా దెబ్బతినడం జరిగింది. ఈ నేపథ్యంలో కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి గురువారం గుమ్మలదిబ్బ గ్రామంలో పర్యటించారు. ఈ నేపథ్యంలో గుమ్మలదిబ్బ గ్రామానికి ప్రధాన పంచాయతీ కాలువ పలు చోట్ల ఆక్రమణలకు గురి కావడం.. సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో దీనిపై ఎమ్మెల్యే యుద్ధప్రాతిపదికన ఈ కాలువను శుభ్రం చేయాలని సంబంధిత అధికారులకు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ నేపథ్యంలో ఎంపీడీవో శ్రీహరిరెడ్డి సూచనల మేరకు కోవూరు పంచాయతీ అధికారి శ్రీనివాసరావు ఆ ప్రాంతంలో జేసీబీ ద్వారా శుభ్రం చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. దీంతో గుమ్మలదిబ్బ గ్రామంలోని ప్రజలు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## వైభవంగా పెనుశిల లక్ష్మీనృసింహుని కళ్యాణోత్సవం

### ..శ్రీవారి దర్శనానికి పోటెత్తిన భక్తులు



**పెంచలకోన (రాపూరు), జూన్ 7 ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో శని వారం శ్రీ పెను శిల లక్ష్మీనరసింహ స్వామి వారి దర్శనానికి పెద్ద ఎత్తున భక్తులు పోటేత్తి పో యారు. బ్రహ్మోత్సవాల అనంతరం వచ్చిన 4వ శనివారం కావడంతో స్వామి వారి ఆల యంలో భక్తుల రద్దీనెలకోంది. తెల్లవారుజా మున 4.30 కి స్వామి వారి మూల మూర్తికి అభిషేకంగో పూ జ, పూలాంగి సేవ నిర్వహిం చా రు. ఉదయం 9.30కి స్వామి వారి ఆస్థాన మండపంలో స్వామి



వారికి ఉభయ దేవేరులైన ఆధిలక్ష్మీ, చెంచులక్ష్మీ అమ్మవార్లతో వేదపండితులు, వేద మంత్రోచ్ఛరణలతో కళ్యాణం శాస్త్రోక్తంగా నిర్వహించారు. సాయంత్రం స్వామి, అమ్మవార్లను తిరుచ్చిపై వుంచి తిరుచ్చిఉత్స వం నిర్వహించారు. తదుపరి స్వామి అమ్మవార్లకు సహస్ర దీపాలంకరణ మండపంలో ఊంజల్ సేవ నిర్వహించారు. శనివారం నమా ఆళ్వార్ తిరునక్షత్రం పురస్కరించుకోని కోనలో నాలాయిర దివ్యప్రభంధం గణాన్ని (4000 పాసురములు) లను హైదరాబాదుకు చెందిన శ్రీ వైష్ణవ స్వాములు 6 మంది భాగవోత్తముగా రోజుకి 800 పాశురములు చొప్పున ఐదు రోజుల పాటు (9వ తేది) వారకు అగూలాగా నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమాలలో పాల్గొని స్వామి, అమ్మవార్లను దర్శించుకోని పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున వచ్చిన భక్తులకు కావలసిన భోజన, వసతి ఏర్పాట్లను ఆలయ ఉప కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డి, ఆలయ మాజీ ఛైర్మన్ చెన్ను తిరిపాల్ రెడ్డిల ఆధ్వర్యంలో సినియర్ సహాయకుడు పాలవల్లి లక్ష్మీ నారాయణ, ఎఇ వినోద్, సిబ్బంది నరసింహ్, వెంకటసుబ్బయ్య, తదితరులు పర్యవేక్షించారు. స్వామి వారి పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా ఆలయ ప్రధానార్చకులు రామయ్య స్వామి, పెంచలయ్య స్వామి, అర్చక స్వాములు గుండ్లూరు శశి స్వామి, మధు స్వామి, వర్ధన్ స్వామి, వెంకట బాలజీ స్వామి, వినోద్ స్వామి, నాగరాజు స్వామి, సాయి స్వామి తదితరులు నిర్వహించారు.

## శేషవాహనంలో స్వామివారు



**కోవూరు, జూన్ 7 ప్రభాతవార్త :** కోవూరులోని గాంధీపార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కామాక్షి సమేత మల్లికార్జున స్వామి దేవస్థానంలో బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారంరాత్రి స్వామివారు శేష వాహనంలో భక్తులు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలను, హోమ కార్యక్రమాలను సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. అనంతరం స్వామివారు కోవూరు పురవీధుల్లో శేష వాహనంలో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా గౌడ సంఘం వారు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో చేవూరు కృష్ణప్రసాద్, భక్తులు ఉన్నారు.

